ఆంధ్రప్రదేశ్

# దళిత ఉద్యమ చరిత్ర

యాగాటి చిన్నారావు

ఆంధ్ర ప్రదేశ్

# దళిత ఉద్యమ చరిత్ర

**(1900 - 1950)**

**యాగాటి చిన్నారావు**

తెలుగు: ప్రభాకర్ మందార

**హైదరాబాద్ బుక్ ట్రస్ట్**

మొదటి ముద్రణ : ఏప్రిల్, 2007

పునర్ముద్రణ : 2008, 2011

ఆంగ్లమూలం: Dalit's Struggle for Identity, Chinna Rao Yagati, Kanishka Publishers, New Delhi, 2003

© : Author.

ప్రతులకు, వివరాలకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్,
ప్లాట్ నెం.85,
బాలాజీనగర్, గుడిమల్కాపూర్,
హైదరాబాద్ - 500 067
ఫోన్: 23521849
www.hyderabadbooktrust.blogspot.com

ముద్రణ: అనుపమ ప్రింటర్స్, గ్రీన్ వ్యూ, 126 శాంతినగర్, హైదరాబాద్-28
ఫోన్: 23391364, 23304194

అంకితం

మా తాతయ్య

యాగాటి లక్ష్మణుడుకు

# మూడవ ముద్రణకు ముందుమాట

ఈ సిద్ధాంత గ్రంథ రచనా కాలం నాటికి "దళితుల చరిత్ర", "దళితులపై పరిశోధన" అనే అంశాలు ఫ్యాషన్ కాదు. అయినప్పటికీ ఎన్నో సమస్యల నెదుర్కొని, ఎంతో శ్రమకోర్చి, మరెంతో మందిని Interview ల కోసమని, Material కోసమని ఇబ్బందిపెట్టి తయారు చేసిన గ్రంథమిది. అయితే నా శ్రమ వృధా కాలేదని పదేళ్ళ తరువాత తెలిసింది.

ఈ దశాబ్ద కాలంలో, ముందుగా ఈ సిద్ధాంత గ్రంథాన్ని 2003లో ప్రచురించడం జరిగింది. తర్వాత కీ.శే. S. R. శంకరన్, IAS గారి సలహాతో గీతా రామస్వామి గారు (హైదరాబాద్ బుక్ ట్రస్ట్) 2005లో ఈ గ్రంథాన్ని అనువాదం కోసం ప్రభాకర్ మందార గారికి ఇచ్చారు. ఎన్నో కుటుంబ సమస్యలున్నప్పటికీ, అనువాద భారాన్ని 'బాధ్యత'గా స్వీకరించి ఆయన ఎంతో శ్రద్ధతో పూర్తి చేసారు. అలా తొలి తెలుగు ప్రచురణ 2007 ఏప్రిల్‌లో వెలుగులోకి వచ్చింది. ఏడాది తిరక్కముందే తెలుగు ప్రతులు దొరకని పరిస్థితి రావడంతో 2008 మార్చిలో రెండో ముద్రణ అవసరమైంది.  మధ్యలో మరో విశేషం - 2009 సంవత్సరానికి కేంద్ర సాహిత్య అకాడెమీ (న్యూ ఢిల్లీ) వారు దీనికి అనువాద పురస్కారం ప్రకటించారు. ఇప్పుడిది మూడవ ముద్రణ.

ఈ దశాబ్ద కాలంలో వర్గీకరణ ఉద్యమాలతో, ఇటీవల జరుగుతున్న ప్రత్యేక తెలంగాణా ఉద్యమాలతో ఎంతో తలమునకలై ఉన్న తెలుగు పాఠక లోకం, ఈ ఉద్యమాల ప్రభావంతో మరెన్నో విలువైన గ్రంథాలు వస్తున్నప్పటికీ ఈ పుస్తకాన్ని ఆదరిస్తున్నందుకు మరొక్కసారి కృతజ్ఞతలు తెలుపుకొంటూ..

- డా. యాగాటి చిన్నారావు

నవంబర్ 2011

# ముందుమాట

దక్షిణ భారత దళిత ఉద్యమాన్ని అర్థంచేసుకునేందుకు చేసిన ప్రయత్నం యిది. వలసవాదుల కాలం చివరి దశలో దళితుల చరిత్ర, వారి సామాజిక ఆర్థిక పరిస్థితి, రాజనీతి, సంస్కృతి, నిరసన సాహిత్యం వంటి అంశాలను ఈ అధ్యయనంలో లోతుగా పరిశీలించడం జరిగింది. అయితే ఇది ఆంధ్ర ప్రాంతానికి (మద్రాస్ ప్రెసిడెన్సీలోని తెలుగు మాట్లాడేవారి ప్రాంతాలకు), హైదరాబాద్ ప్రాంతానికి (అప్పటి నిజాం రాష్ట్రంలోని తెలుగు మాట్లాడేవారి ప్రాంతాలకు, అంటే ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే పరిమితం.

దళితోద్యమం పందొమ్మిదో శతాబ్దపు చివర్లో ప్రారంభమయినట్టు కనిపిస్తోంది. అసలు అధికారం అంటే ఏమిటో ఆ కాలంలోనే కొందరు దళితులు చవి చూశారు. వారికి కొత్త ఆలోచనలు, కొత్త వనరులు అందుబాటులోకి వచ్చాయి. మద్రాస్ ప్రభుత్వం 1893లో ఆంధ్రలో స్థానిక బోర్డుల కింద దళితుల కోసం ప్రత్యేక పాఠశాలలను, శిక్షణాలయాలను నెలకొల్పింది. దళిత విద్య అనేదొక కీలకమైన అంశం – మాగ్నాకార్టా అని చెప్పవచ్చు. దానివల్ల ప్రత్యక్షంగా లబ్దిపొందిన వారి సంఖ్య స్వల్పమే అయినా మొత్తం దళిత సమాజపు దృక్పథంలో, వారి జీవన విధానంలో మార్పు వచ్చేందుకు అది దోహదం చేసింది. అప్పటినుంచే దళితులకు ఓ గౌరవప్రదమైన భవిష్యత్తు రూపుదిద్దుకోవడం మొదలయింది. తెలంగాణా అంతటా ఆయా స్థానిక సంస్థల్లో చదువుకున్న దళితులు విభిన్న సిద్ధాంతాల, సంస్థల సాయంతో దోపిడీ సంప్రదాయాలను ప్రశ్నించడం మొదలుపెట్టారు. హైదరాబాద్‌లో మొట్ట మొదటి దళిత సంస్థ 1906లో ఏర్పడింది. ఈ దళిత చైతన్యం మూలాలను, దక్షిణ భారత దేశంలో దళితోద్యమం ఒక స్వతంత్ర ఉద్యమంగా రూపొందిన క్రమాన్ని కనుగొనేందుకు గాను 1900 సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకోవడం జరిగింది. రెండోది, మన దేశానికి రాజకీయ

స్వాతంత్ర్యం 1947లోనే వచ్చినప్పటికీ ఈ అధ్యయన కాలాన్ని 1950 వరకూ పొడిగించాను. ఎందుకంటే మొత్తం ఆంధ్ర దళితోద్యమానికే కేంద్రబిందువైన హైదరాబాద్ అప్పటివరకూ నిజాం ఏలుబడిలో కొనసాగింది. దళితోద్యమంలో అనైక్యతా ధోరణులు చోటుచేసుకున్నందువల్ల 1950 సంవత్సరానికి ప్రత్యేక ప్రాముఖ్యత వుంది. కాగా తెలంగాణా విమోచనోద్యమం (1946-51) కారణంగా దళితోద్యమం మసకబారిపోయింది. తెలంగాణా విమోచనోద్యమంలో ఎంతోమంది దళితులు కమ్యూనిస్ట్ జెండా కింద పనిచేశారు.

భారతదేశంలో దళితోద్యమ మూలాలను, దాని అభివృద్ధినీ పరిశీలించేందుకు తగిన ప్రత్యక్ష వనరులు గానీ, సమాచారం గానీ అందుబాటులో లేవు. అంటే పందొమ్మిదో శతాబ్దిలో, ఇరవైయ్యవ శతాబ్దం మొదట్లో దళితుల సామాజిక జీవితం రాజనీతి, కనీసం సంస్కృతి ఎలా వుండేదో సరిగా తెలియడం లేదు. దురదృష్టవశాత్తు అధికార వర్గాలు గానీ, అనధికార వర్గాలు గానీ దళితుల సమగ్ర జీవిత చిత్రణకు పనికొచ్చే సమాచారాన్ని ఎక్కడా నమోదు చేయలేదు. అయినప్పటికీ చెదురుమదురుగా లభించిన సమాచారంతోనే నేను దళితుల గతాన్ని పునర్నిర్మించే ప్రయత్నం చేశాను.

ఇటు ఆంధ్ర, హైదరాబాద్ ప్రాంతాలలోని దళితుల జీవితాలకు సంబంధించిన వివిధ అంశాలను అర్థం చేసుకోవడం, అటు సమకాలీన సామాజిక, రాజకీయ ఉద్యమాలతో దళితుల వ్యవహారం, భాగస్వామ్యం, సంబంధాలను విశ్లేషించడం ఈ అధ్యయన లక్ష్యం.

**- యాగాటి చిన్నారావు**

# పరిచయం

సాధారణంగా మానవ శాస్త్రవేత్తలూ, సామాజిక శాస్త్రవేత్తలే దళితులపై అధ్యయనాలు జరుపుతుంటారు. వారి అధ్యయనాలు విలువైనవే అయినప్పటికీ వాటిలో చారిత్రక నేపథ్యం కొరవడుతూ వుంటుంది. అందుకే దళితుల చరిత్ర గురించి ... అందులోనూ కొంత నిర్లక్ష్యానికి గురైన దక్షిణ భారతదేశ తెలుగు ప్రాంతాల్లోని దళితుల గురించి మరో చరిత్రకారుడు రచనకు ఉపక్రమించడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది.

క్రైస్తవ మతమార్పిడితో, గాంధేయ ఉద్ధరణతో, కమ్యూనిస్ట్ సంఘాలతో దళితులకు వున్న అనుబంధాల గురించి యాగాటి చిన్నారావు మనకు ఎంతో విలువైన సమాచారాన్ని అందిస్తున్నారు. ప్రత్యేకించి ఆంధ్ర ప్రాంత పరిస్థితుల్లో ఈ మూడు ముఖ్యమైన శక్తులలో ఏదో ఒకదాన్ని ఎన్నుకునేందుకు దళితులు అనుసరించిన మార్గమేమిటో, దాని చారిత్రక నేపథ్యమేమిటో చిన్నారావు చాలా చక్కగా వివరించారు.

ఏ చరిత్రకారుడికైనా సానుభూతి, సమతుల్యత రెండూ వుండాలి. సానుభూతి ఎందుకంటే పీడిత వర్గం అనేకానేక సమస్యలనూ ఆంక్షలనూ అధిగమించాల్సిన పరిస్థితులలో వుంటుంది. ఇక సమతుల్యత దేనికంటే భారతదేశంలోని ఇతర వర్గాలు కూడా వివిధ సమస్యలనూ, పరిమితులనూ ఎదుర్కొంటుంటాయి. దళిత చైతన్యాన్ని ఆవిష్కరించాలంటే చరిత్రకారుడు దళితోద్యమాన్ని లోపలినుంచీ, బయటినుంచీ చూడాల్సి వుంటుంది. చిన్నారావు ఈ విషయంలో సఫలీకృతులయ్యారు. వాస్తవాలను ఎంతో సానుభూతితో పరిశీలించి వాటిని సమగ్రంగా నమోదు చేశారు. జన్మతః ఆంధ్రుడైన చిన్నారావు నేడు ఉత్తర భారత దేశంలో కూడా మంచి పేరు ప్రతిష్ఠలను సంపాదించుకున్నారు. తెలుగు ప్రాంత చరిత్రరచన వారికి చాలా సానుకూలమైన అంశం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1296](http://kinige.com/kbook.php?id=1296)**

* * *